క్లుప్తంగా

కార్మికుల సేవలు వెలకట్టలేనివి


కార్మికులకు దస్తులు అందజేస్తున్న దాత

మొయినాబాద్‌రూరల్‌: కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారిని సన్మానించడం సంతోషంగా ఉందని నక్కలపల్లి మాజీ సర్పంచ్‌ స్వప్న అన్నారు. దసరా పండగను పురస్కరించుకొని గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు అంజయ్యగౌడ్‌, మాజీ సర్పంచ్‌ బాలరాజ్‌ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

షాద్‌నగర్‌రూరల్‌: కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. పట్టణంలోని 7వ వార్డు హైటెక్‌ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుందని పేర్కొన్నారు. మట్టి రోడ్లు గుంతలుగా మారాయని, వెంటనే సీసీరోడ్లు నిర్మించాలని కోరారు. ఇందులో కాలనీ వాసులు బిజిలీ సత్యం, నర్సింహులు, ఆంజనేయులు, రమేష్‌, రాజు, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

ఎమ్మెల్యే సబితారెడ్డి

మొయినాబాద్‌రూరల్‌: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్‌ఎస్‌ శ్రేణులకు మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి పిలుపునిచ్చారు. దసరాను పురస్కరించుకొని పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి.. ఎమ్మెల్యేను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన కమలనాథులు


ఎంపీ డీకే అరుణతో నాయకులు

షాద్‌నగర్‌: దసరాను పురస్కరించుకొని మహబూబ్‌నగర్‌ ఎంపీ డీకే అరుణను నగరంలోని ఆమె నివాసంలో బీజేపీ షాద్‌నగర్‌ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌, విజయభాస్కర్‌, నర్సింహ్మ, శివారెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, గణేశ్‌, శంకర్‌, మహేశ్‌, అనిల్‌కుమార్‌, రంగయ్య, బాల్‌రాజ్‌, తిరుపతి, రాజు నాయక్‌ తదితరులు ఉన్నారు.

అంబులెన్స్‌ల ప్రారంభం


అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌

షాద్‌నగర్‌: ఆపదలో ఉన్న వారికి తక్షణ వైద్య సహాయం అందించి, ఆస్పత్రులకు తరలించేందుకు అంబులెన్సులు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ అన్నారు. శంషాబాద్‌ లిమ్స్‌ ఆస్పత్రి.. షాద్‌నగర్‌లో ఉచిత సేవలు అందించేందుకు నాలుగు అంబులెన్స్‌లను ఏర్పాటు చేసింది. శుక్రవారం వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్‌, చెన్నయ్య, విశ్వం, తిరుపతిరెడ్డి, బస్వం, శ్రీకాంత్‌రెడ్డి, ఇబ్రహీం, ఖదీర్‌, ముబారక్‌, పెంటయ్య, అశోక్‌, రవికుమార్‌, రాజేందర్‌రెడ్డి, మసూద్‌ పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

కొందుర్గు: మండల కేంద్రంలోని హజ్రత్‌ సయ్యద్‌ రహమతుల్లా దర్గాలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చాదర్లు కప్పి పూలతో అలంకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు తెలిపారు. ఇందులో కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు సయ్యద్‌ సాదిక్‌, ఫయామ్‌, ఇబ్రహీం, జహంగీర్‌, ఇసాక్‌, ఇస్మాయిల్‌, మెహరాజ్‌, మతీన్‌, హర్షద్‌, ఐదర్‌గోరి, లయిక్‌, హలీం, పురుషోత్తం రెడ్డి, రామయ్య గౌడ్‌, ఫైల్మాన్‌, మానయ్య పాల్గొన్నారు.


చేవెళ్ల: అమ్మవారి ఊరేగింపులో భక్తజనం


చేవెళ్ల: శోభాయాత్రలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కొత్తూరు: శమీవృక్షానికి పూజలు చేస్తున్న నాయకులు


చేవెళ్ల: ఆలూరులో కళాకారుల ఆటపాట


మొయినాబాద్‌రూరల్‌: దసరా వేడుకలో..


నందిగామ: నర్సప్పగూడలో జమ్మిచెట్టు వద్ద..


చేవెళ్ల: దుర్గామాత ప్రతిమను నిమజ్జనం చేస్తున్న భక్తులు


మొయినాబాద్‌రూరల్‌: వెంకటాపూర్‌లో దుర్గామాత నిమజ్జనం


మొయినాబాద్‌రూరల్‌: మేడిపల్లిలో అమ్మవారి లడ్డూను కైవసం చేసుకున్న భక్తుడు మల్లేశ్‌


కొందుర్గు: ముట్పూర్‌లో శమీపూజ చేస్తున్న గ్రామస్తులు

కనుల పండువగా దసరా

సమస్త విజయాలకు సంకేతంగా భావించే విజయదశమి గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ప్రజలు నూతన వస్త్రాలు ధరించి శమీచెట్టుతో పాటు దేవతామూర్తులు, వాహనాలు, ఆయుధాలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం పాలపిట్టను దర్శించుకొన్నారు. అమ్మవారి రథాలను ఊరేగించారు. నిర్ణీత ప్రాంతంలో భారీ రావణాసురుడి ప్రతిమను దహనం చేసి సంబురాలు చేసుకొన్నారు. ఒకరినొకరు అలైబలై చేసుకొన్నారు. బంగారం(జమ్మి) ఇచ్చిపుచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గమ్మను శోభాయాత్రగా.. శుక్రవారం నిమజ్జనం చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్‌


మొయినాబాద్‌: చిలుకూరులో ఉత్సవమూర్తుల ఊరేగింపు


మొయినాబాద్‌: పెద్దమంగళారంలో అమ్మవారి ఊరేగింపు


కొందుర్గులో.. లక్ష్మీనృసింహుడికి పల్లకీసేవ


చేవెళ్ల: ఊరేళ్లలో శమీపూజ


షాబాద్‌: హైతాబాద్‌లో జమ్మికి పూజ


చేవెళ్ల: వేంకటేశ్వరస్వామి ఆలయంలో గరుడవాహన సేవ


షాబాద్‌: తాళ్లపల్లిలో దుర్గామాత శోభాయాత్ర


షాబాద్‌: కుమ్మరిగూడలో శమీవృక్షానికి పూజ


షాబాద్‌: దుర్గామాత శోభాయాత్రలో భక్తులు

కాలుష్య కారక కంపెనీని తొలగించాలి

చేవెళ్ల: పర్యావరణానికి ప్రమాదకరంగా మారిన కాలుష్య కంపెనీని తొలగించాలని ప్రజలు డిమాండ్‌ చేశారు. మండల పరిధి అంతారం సమీపంలో మరీన్‌ ఫుడ్స్‌, ఫీడ్స్‌ పేరుతో నిర్వహిస్తున్న చికెన్‌, ఫిష్‌, వేస్టేజ్‌ ప్లాంట్‌కు వ్యతిరేకంగా దసరా రోజున.. ఆ గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కంపెనీతో దుర్వాసన వస్తోందని, దాంతో పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అందరికీ ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వాపోయారు. పర్యావరణం దెబ్బతింటోందన్నారు. వ్యర్థాలను భూమిలో పాతి పెట్టడం వలన పంట పొలాలపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఇదే విషయమై పలుమార్లు.. అధికారులు, నాయకులకు ఫిర్యాదు చేశామని, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలుష్య కారక కంపెనీని తొలగించాలని కోరారు.


నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

గాంధీ సిద్ధాంతం.. ప్రపంచ దేశాలకు ఆదర్శం

'జాతిపిత మహాత్మాగాంధీ(మోహన్‌దాస్‌ కరమ్‌చంద్‌ గాంధీ) అహింసా సిద్ధాంతం ప్రపంచ దేశాలకు ఆదర్శం. సత్యం, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం ప్రసాదించిన మహనీయుడు. ఆయనను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి' అని వక్తలు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు సకల జనులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి, నెట్‌వర్క్‌


ఆమనగల్లు: జాతిపిత విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

రావణ దహన ప్రక్రియలో వివాదం

ఇబ్రహీంపట్నం: దసరా పండుగను పురస్కరించుకొని రావణ దహనం నేపథ్యంలో ఇరువర్గాల మధ్య స్వల్ప వివాదం నెలకొంది. ప్రతిమను కాల్చొద్దంటూ ఒక వర్గానికి చెందిన కొందరూ అభ్యంతరం తెలపడంతో పరిస్థితులు ఉద్రిక్తతకు దారితీశాయి. వివరాలు ఇలా ఉన్నాయి. పోచమ్మ ఆలయం బస్తీలో ఏర్పాటు చేసిన దుర్గమాత మండపం వద్ద రావణాసురిడి ప్రతిమను దహనం చేసేందుకు నిర్వాహకులు సన్నద్ధం కాగా.. కొందరు స్థానికులు తమ దేవుడిని ఎలా దహనం చేస్తారని ప్రశ్నించారు. దీంతో కొంత అలజడి రేగినప్పటికీ.. వెంటనే పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఆందోళన కారులను చెదరగొట్టారు. ఈ ఘటనపై బస్తీ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం దహన కార్యక్రమం నిర్వహించారు.

స్నేహితురాళ్లకు చేయూత

మంచాల: భర్తను కోల్పోయిన స్నేహితురాళ్లకు కొందరు అండగా నిలిచారు. మండల పరిధి ఆరుట్ల గ్రామానికి చెందిన (2006- 2007 పదో తరగతి బ్యాచ్‌) బూర నిర్మల, నూకం కవితల భర్తలు చనిపోయారు. చిన్న తనంలోనే వారి బతుకల్లో చీకట్లు కమ్ముకోవడంతో కలత చెందిన బాల్యమిత్రులు.. ఆపన్నహస్తం అందించారు. రూ.64 వేలు ఆర్థిక సహాయం చేశారు.

11 చీరలు.. రూ.13 లక్షలు

వేలంలో అమ్మవారి చీరలను కైవసం చేసుకున్న భక్తులు

షాద్‌నగర్‌: నవరాత్రులు పూజలందుకున్న దుర్గాదేవి చీరలను వేలం పాటలో భక్తులు పోటీ పడి దక్కించుకున్నారు. ఫరూఖ్‌నగర్‌ మండలం మధురాపూర్‌ గ్రామంలో ప్రతిష్ఠించిన అమ్మవారి నిమజ్జనం సందర్భంగా.. శుక్రవారం చీరలను వేలం వేయగా.. బొమ్మ అనిత భిక్షపతిగౌడ్‌ దంపతులు రూ.1,01,116, లక్నాపురం ఇందిరా రాంరెడ్డి రూ.1,01,116, లిఖిత శ్రీనివాస్‌ రూ.1,16,116, పి. భారతమ్మ పద్మారెడ్డి రూ.1,41,116, లక్నాపురం రామేశ్వరమ్మ దామోదర్‌రెడ్డి రూ.1,31,116, మల్కాగారి పావని వెంకట్‌రెడ్డి రూ.1,11,111, లక్నాపురం వసంత బుచ్చిరెడ్డి రూ.99,999, శ్రావణి వెంకట్‌రెడ్డి రూ. 2,01,116, బొమ్ము లక్ష్మమ్మ నర్సింహులు రూ.1,21,116, కేతావత్‌ కవిత జైహింద్‌ రూ.75,116, అనుసూయమ్మ రూ.1,11,111లకు చీరలను కైవసం చేసుకున్నారు. మొత్తం 11చీరలకు రూ.13 లక్షల 55,149 సమకూరాయని నిర్వాహకులు తెలిపారు. అనంతరం గ్రామంలో పురవీధుల గుండా అమ్మవారిని ఊరేగించారు.


భక్తులకు చీరలు అందజేస్తున్న నిర్వాహకులు

హోరు.. స్థానిక జోరు

- ముగిసిన దసరా..
- ఊపందుకున్న పంచాయతీ సందడి
- మొదలైన గ్రూపు రాజకీయాలు
- అభ్యర్థుల వేటలో పార్టీల నేతలు

మొయినాబాద్‌రూరల్‌: పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి దసరా ముగింపుతో జోరందుకుంది. రిజర్వేషన్ల ప్రక్రియ ముగియడం, గడిచిన ఏడాది కాలంగా ఎదురు చూసిన పంచాయతీ ఎన్నికల నగారా మోగడంతో ఆశావహుల్లో ఆశలు చిగురించాయి. రిజర్వేషన్లతో కొందరికి నష్టం కలిగినా.. కలిసొచ్చిన వారు ప్రజాక్షేత్రంలోకి పరుగులు తీస్తున్నారు. ఇక రాజకీయ పార్టీల నేతలు.. అభ్యర్థుల వేట కొనసాగిస్తున్నారు.

ఓటర్లు 30,250 మంది

మండలంలో ఒక జెడ్పీటీసీ, ఒక ఎంపీపీ, తొమ్మిది ఎంపీటీసీలు, 19 సర్పంచ్‌ స్థానాలు ఉన్నాయి. ఇందులో జెడ్పీటీసీకి బీసీ మహిళ కాగా.. ఎంపీపీ బీసీ జనరల్‌కు కేటాయించారు. ఎంపీటీసీ తొమ్మిది స్థానాల్లో అమ్డాపూర్‌ జనరల్‌ మహిళ, బాకారం బీసీ జనరల్‌, శ్రీరామ్‌నగర్‌ బీసీ మహిళ, తోల్‌కట్ట బీసీ మహిళ, మేడిపల్లి జనరల్‌, చిన్నమంగళారం ఎస్సీ జనరల్‌, కనకమామిడి బీసీ జనరల్‌, రెడ్డిపల్లి ఎస్సీ జనరల్‌, కేతిరెడ్డిపల్లి జనరల్‌కు రిజర్వేషన్‌ కల్పించారు. ఇక మండలంలో 30,250 మంది ఓటర్లు ఉండగా.. అందులో 15,280 మంది పురుషులు, 14,969 మంది మహిళలు, ఇతరులు ఒకరు ఉన్నారు. 19 గ్రామ పంచాయతీలు ఉండగా.. వీటిల్లో 166 పోలింగ్‌ కేంద్రాలు ఏర్పాటు చేశారు.


మండల పరిషత్‌ కార్యాలయం

సర్పంచుల రిజర్వేషన్లు

అమ్డాపూర్‌ ఎస్సీ-మహిళ. అప్పారెడ్డిగూడ బీసీ-మ. బాకారం జాగీరు బీసీ-మ. చెందానగర్‌ జనరల్‌. చిన్నమంగళారం ఎస్సీ- జనరల్‌. ఎల్కగూడ బీసీ-మ. కనకమామిడి జనరల్‌-మ. కాశింబౌలి బీసీ-జ. కేతిరెడ్డిపల్లి బీసీ-జ. మేడిపల్లి-జ. మోత్కుపల్లి-జ. నాగిరెడ్డిగూడ జనరల్‌-మ. నక్కలపల్లి ఎస్సీ-జ. కుతుబొద్దీన్‌గూడ బీసీ-జ. రెడ్డిపల్లి బీసీ-జ. శ్రీరామ్‌నగర్‌ ఎస్సీ-మ. తోల్‌కట్ట బీసీ-మ. వెంకటాపూర్‌ జనరల్‌- మ. ఎత్‌మార్‌పల్లి జనరల్‌. ఇదిలా ఉండగా.. మరో మూడు వారాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆశావహులు పోటాపోటీగా ప్రజాసేవకు పరుగు తీస్తున్నారు. సత్తాను చాటుకునేందుకు తమ అనుచరులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు.

బాలాజీ సన్నిధిలో చక్రతీర్థం


పుష్కరిణిలో స్వామివారికి చక్రతీర్థ సేవ

చేవెళ్ల: బాలాజి లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల పూజలు.. దసరా రోజున స్వామి వారి చక్ర తీర్థసేవ(తెప్పోత్సవం)తో ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారిని గరుడవాహన సేవ, తెప్పోత్సవం, రాత్రి అశ్వవాహన సేవలతో ఉత్సవాలను నిర్వహించి, భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఇదిలా ఉండగా.. ఆలయంలో నవరాత్రులు స్వామి వారికి వాహన సేవలు ఊరేగింపు, ప్రత్యేక పూజలు చేశారు. చివరి రోజు విజయదశమిన ఆలయ పుష్కరిణి వద్ద స్వామి వారికి తెప్పోత్సవ సేవలు చేశారు. ఈ క్రతువును చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. వేడుకలను ఆలయ పూజారులు వాహనాచార్యులు, కన్న పంతులు, వాసుదేవాచార్యులు శ్రీపాదు తదితరులు నిర్వహించారు. అనవాయితీగా గ్రామానికి చెందిన ఆలయ మేటిదారులు, పనివారు కలిసి ఈ ఉత్సవాన్ని జరుపుకొన్నారు.

మాజీ మంత్రికి పరామర్శ

షాద్‌నగర్‌: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ అంత్యక్రియలు శుక్రవారం జడ్చర్ల పరిధి తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న షాద్‌నగర్‌ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌.. మాజీ మంత్రిని పరామర్శించారు.